# ఏలూరులో చేనేతసభ సంరంభం

## బుద్ధిరాజువారి అధ్వర్యం - ప్రగడకోటయ్య ఢంకా

పట్టణకాంగ్రెసుసంఘ అధ్యక్షులు శ్రీ బుద్ధిరాజు రాజభూషణరావుగారి అధ్యక్షతను చేనేత పారిశ్రామికుల బహిరంగసభ ఒకటి జరిగింది. సభకు అయిదువేలమంది పౌరులు పారిశ్రామికులు హాజరైరి. మహాసభ ముందుగ, చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికసంఘ ప్రధానకార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారిని ఊరేగించిరి. ఊరేగింపులో దాదాపు వెయ్యమంది పౌరులు పారిశ్రామికులు పాల్గొన్నారు. చూచి ఎంతో ఉత్సాహముగావుండి "గాంధీకీజై" అనే నినాదములతో పట్టణము మారుమ్రోగింది. ఊరేగింపు ముగిసింది. గాంధీనగర్ గవరమ్మ గుడివద్ద సాయంత్రము గం॥ 7 లకు సభ ప్రారంభమైనది. జాతీయగీతాలతో సభ ప్రారంభమైనది. శ్రీ ప్రగడ కోటయ్యగారు చేనేత పారిశ్రామికుల నుద్దేశించి ఉపన్యాసము ప్రారంభించినారు. నూరుసంవత్సరాలుగా వుంటున్న మిల్లుపోటీని తట్టుకొని ఈనాటికి చేనేత పరిశ్రమ బ్రతికేవుంది. యంత్రాలాభివృద్ధిపై అంధవిశ్వాసముగల కమ్యూనిస్టులు చేనేతపరిశ్రమకు భవిష్యత్తులేదని, దేశాభివృద్ధికి యంత్రాలు అవసరమని కుతర్కము చేయుచున్నారు. మనపాలిటి దేవుడులాగ మహాత్మగాంధీ వున్నారనియు, వారు గత 25 సం॥లుగ ఖద్దరు పరిశ్రమాభివృద్ధికై నిరంతరము కృషి చేయుచున్నారనియు, ప్రజలు యిప్పుడిప్పుడు ఖద్దరు తత్వమును అర్థముచేసుకొని ఆపరిశ్రమ మన భారతదేశ భవిష్యత్తుకు, ప్రపంచశాంతికేలా తోడ్పడగలదో గుర్తించుచుండుట సంతోషదాయకమనియు భారతదేశము పూర్వపుటౌన్నత్యము పొందాలంటే ఖద్దరు చేనేతపరిశ్రమలు అభివృద్ధిచెందాలని, ఇందుకు కాంగ్రెసు, తదితర జాతీయసంస్థలు తగిన ప్రోత్సాహమిచ్చుటకు సిద్ధముగావున్నవనియు. ఈ సదవకాశమును చేనేత పారిశ్రామికులు వుపయోగించుకుని, ఖద్దరు పరిశ్రమాభివృద్ధికి కృషిచేయుచూ, భారతదేశ స్వాతంత్ర్య సంపాదనకు తోడ్పడాలని పారిశ్రామికులను హెచ్చరించిరి.

ఈనాడు భారతదేశములో గుడ్డ కొరతవుండగా ఆయాప్రాంతాలలోని జాతీయ సంస్థలు, జాతీయ నాయకులు ఖద్దరును విరివిగా వుత్పత్తిచేయించిన, నూలులేని కారణముగ పనిలేకయున్న లక్షలాది మగ్గములకు నూలును అందించిన, భారతదేశావసరములకు మించిన గుడ్డను చేనేత పారిశ్రామికులు తయారుచేయగలరని, అందుకు ప్రజలందరూ తోడ్పడి యీ గుడ్డకొరతను, అటు నిరుద్యోగమును రూపుమాపాలని చెప్పిరి. కమ్యూనిస్టులను చేనేత సంఘాలనుండి బహిష్కరించడము, రాజకీయ కారణాలమీదనే బహిష్కరించడము జరిగిందని చెప్పిరి.

శ్రీయుతులు ఆత్మకూరి గోవిందాచార్యులు, అకాశపు శంకరయ్య, గరికిపాటి జోగయ్య శర్మగారు ఉపన్యసించిరి.

### తీర్మానము

రాష్ట్ర చేనేత సంఘమువారు చేతిపనులమీద విశ్వాసములేక యంత్రాలాభివృద్ధికి కృషిచేస్తున్న కమ్యూనిస్టులను చేనేత సంఘాలనుండి బహిష్కరించిరి. ఈ తీర్మానము మహాసభలో ఏకగ్రీవముగా అంగీకరింపబడినది.

కొప్పుల సత్యనారాయణ
ఏలూరుపట్టణ జాతీయ కార్మికసంఘ
జాయింటు సెక్రటరీ

## సంస్కారణ వివాహము

శ్రీ గోదెం టియ్యరెడ్డికి (మదనపల్లి, చిత్తూర్ జిల్లా) శకుంతలమ్మనిచ్చి 4 వ తేదీన గుత్తగారిఇంట సంస్కరణ వివాహం జరిగింది. వివాహానికిపూర్వం పసుపు క్రయస్త్రమతంలోనుంచి శుద్ధి సంస్కారం పొంది ఆర్య సమాజ్ని స్వీకరించింది. శ్రీ సుబ్రహ్మణ్యాచారిగారు పౌరోహిత్యం చేసినారు.

## నెల్లూరుజిల్లా గ్రంధాలయ మహాసభ

ఈమహాసభ (మూడవది) యీ నెలాఖరువారములో అల్లూరుపేట(కోవూరుతాలూకా)గ్రామములో జరుపుటకు శ్రీ రాంగంగాధర తిలక్ గ్రంధాలయ నిర్వాహకులు దయతో అంగీకరించిరని తెలుపుటకు సంతసించుచున్నాను. గ్రంధాలయోద్యమము బాగుగా వ్యాపించుటకిట్టి మహాసభలు మిక్కిలి సహాయకారులు. మహాసభ జయప్రదముగా జరుగుటకు గ్రంధాలయముల నిర్వాహకులు, అభిమానులు, పెద్దలు, మిక్కిలిగా తోడ్పడవలెనని ప్రార్థించుచున్నాను. జిల్లాలోని గ్రంధాలయముల విలాసములను కార్యదర్శులు దయచేసి వెంటనే నాకుతెలిపినయెడల మహాసభ కార్యక్రమ వివరములు తెలియచేయుదును. ఈప్రకటనచూచిన మహాశయులెవ్వరైనను, తమకు తెలిసిన జిల్లాలోని గ్రంధాలయముల విలాసములను నాకు తెలుపవలెనని ప్రార్థించుచున్నాను.

సూరపరాజు కోటయ్య, కార్యదర్శి,
నెల్లూరుజిల్లా గ్రంధాలయసంఘం-గుమ్మళ P.O.
(వయా) కావలి.




శ్రీ కె. లక్ష్మీరామమూర్తినాయుడుగారి కుమారులు ప్రసాదనారాయణరావు, వారిపత్ని హేమసరోజవల్లి. పాణిగ్రహణము 27—5—45.


14-6-45 ఆంధ్ర దేశములో

శుభ ప్రభాతమున - ప్రేమ గోపురము

# లైలా మజ్ను

( హిందీ చిత్రం )



బెజవాడ :
సరస్వతీ పిక్చర్ పాలెస్

రాజమండ్రి :
శ్రీ రామాటాకీసు

విజయనగరం :
శ్రీ కృష్ణసినిమా

★

* స్వర్ణలత
* నజీర్
* యాకూబ్
* మజీద్
* ఇస్మాయిల్

ప్రేమ పిపాసులకు ఇది అమృతము.
కాసేపు ఆ రసమునుగ్రోలి ప్రమత్తులుగండి.

FAMOUS FILMS CIRCUIT,
NELLORE BEZWADA GUNTAKAL MADRAS



### ఆవు కనపడలేదు

తెల్లాటి ఒళ్ళు ఆవు. దాదాపోటి 10 రోజుల నుండి కనబడడంలేదు. పోలిక తెలిపితే బహుమానం.
చంద్రశేఖర్ - నెల్లూరు.



జమీన్ రైతు చందా:

| | |
|---|---|
| సంవత్సరానికి | 5—0—0 |
| అర్థ సంవత్సరానికి | 2—12—0 |
| విడి ప్రతి | 0—1—0 |



1. సిద్ధమకరధ్వజ మాత్రలు:— బలహీనత, తీయ మెు॥ వానికి 40 మా. రు. 15-0-0
2. వసంతకుసుమాకరం మాత్రలు:— మధుమేహము, అతిమూత్రము మొ॥ వానికి 60 మా. రూ. 15-0-0.
3. ఆనందసుధ:— సమస్తవ్యాధులకు 8 ఔ॥ రు. 3-0-0.
4. పూర్ణచంద్రోదయం మాత్రలు:— బలహీనతకు వీర్యవృద్ధికి 40 మా రు 10-0-0.
5. స్త్రీసుధ:—స్త్రీల సమస్తవ్యాధులకు 60 మా. రు. 4-0-0.
6. ఆరోగ్యసుధ:— సమస్త మేహవ్యాధులకు 60 మా. రు. 4-0-0.

మావద్ద యింకను 250 రకములమందులు; మాగ్రంథములను ఎల్లప్పుడును సిద్ధముగా వుండును. డాక్టర్
శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి. (M.S.M.Ry.)

యోగరత్నాకరము
●
ప్రథమ ద్వితీయ సంపుటములు 13-0-0
( విడువిడు ప్రత్యేకము )
అడ్రసు :
పండిత యేటూరు శ్రీనివాసాచార్యులుగారు
ఆరోగ్యభవనం
దండువారివీధి, : : నెల్లూరు.

డాక్టర్ వెంకట్స్
చర్మరంజన్
(రిజిస్టర్డ్)
చర్మరోగములకు
చర్మరంజన్ డిపో నెల్లూరు

సుధా చంద్రిక.
"అన్ని తగలను అద్భుతముగ తగ్గించును"
అన్ని చోట్ల దొరకును.
క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.
శ్రీ
దివాకర స్టోర్సు
ట్రంకురోడ్డు. : : నెల్లూరు.

నోటీసు.
యున్యోవరిటీ పండిత
— — డాక్టర్ పి. వి. యస్. రావు,
(కీర్తిరోగ చికిత్సానిపుణులు)
రంగనాయకులపేట, 03 గోపురంవీధి, నెల్లూరు.
స్త్రీ - పురుషుల సమస్త రహస్య, దీర్ఘ వ్యాధులను పూర్తిమీద బాగుచేయుచున్నారు.

నమ్మకమయిన నగలవర్తకులు.
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారుచేయబడి యున్నవి. త్వరగా ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.


Printer, Publisher & Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S.I.)